## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, మార్చి 17, 2026




**రామారెడ్డి మార్చి 16 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అక్రమవడ్డీ వ్యాపారం రోజురోజుకు పట్టించుకునే వారు లేక సామాన్య మధ్యతరగతి కుటుంబాలే వీరికి ఆదాయం, వార వారం రాత్రి పగలు తేడా లేకుండా వడ్డీకి డబ్బులు ఇవ్వడం వసూలు చేయడం అలవాటుగా మారిన వైనం..?

**గతంలో ఇలాంటి ఫైనాన్స్ లు..!**

గతంలో కొన్ని రకాల వడ్డీ వ్యాపారం సంబంధించిన ఫైనాన్స్ లు, వడ్డీ వ్యాపారస్తులు ఇలాంటి దందా కొనసాగిస్తే ప్రభుత్వ నిబంధనలు కొరడా చూపించడంతో కొంతమంది బాధితులకు వెసులుబాటు కలిగి, ఊపిరి పీల్చుకున్న పేద


-మిగతా 2లో..




## ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కేటాయించండి



**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కళాభారతి నుండి 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మరియు వైద్య కళాశాల విస్తరణ అభివృద్ధి కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల నుండి భూమి కేటాయింపు విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి వినతి పత్రం సమర్పించిన గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల కు డైరీ టెక్నాలజీ 60 ఎకరాల నుండి 7 ఎకరాలు మాత్రమే మంజూరు చేశారు కానీ గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ (జి జి హెచ్ గురించి 14 ఎకరాలు అలాగే ఆడిటోరియం ట్రామాకేర్ సెంటర్ స్టాఫ్ క్వార్టర్స్ ముఖ్యంగా 32 పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) సీట్ల మంజూరు


-మిగతా 2లో..


## 2027 జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




2 లో


## పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

-సీనియర్ అసిస్టెంట్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం

-మీ విధులు మీరు సక్రమంగా చేయండి



**ఆర్మూర్ మార్చి 16 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ నందిపేట్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నందిపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్,, జనరల్ వార్డులు, ఫార్మసీ, ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా


-మిగతా 2లో..

# పేదల రక్తంతో వ్యాపారం

మధ్యతరగతి కుటుంబాలు, అలాంటి వ్యాపారం కనుమరుగు అయిపోయిన సందర్భంలో డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకుల లింకేజీ నుండి అప్పులు ఇవ్వడం ప్రారంభించింది. మధ్యతరగతి కుటుంబాల అవసరాలను బట్టి బ్యాంకులో రుణాలు ఇస్తున్నప్పటికీ, మధ్యతరగతి పేదరిక కుటుంబాలను ఆసరా తీసుకొని మళ్ళీ రోజు రోజుకు పుంజుకుంటున్న వడ్డీ వ్యాపారం.

అసలు ఈ వ్యాపారం పై కట్టడి..?

మధ్యతరగతి రోజువారి కూలీలు కార్మికులు యువకుల వాళ్లే వీరికి వ్యాపారం. రోజుకు రూ 10 నుండి రూ20ల చొప్పున వడ్డీకి అప్పులిచ్చి చక్ర వడ్డీ వసూలు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు ఉన్నాయి ప్రజల అవసరాలను ఆసరగా చేసుకొని వారం వారం కట్టే విధంగా గ్రూపులను ఏర్పాటు చేయడం వారి ద్వారా పరిచయాలు పెంచుకొని వారి వ్యాపారాన్ని విస్తరించడం. సుమారు ఐదు నుంచి పదిమంది సభ్యులుగా చేర్చుతూ వారి నుండి ఏకంగా వారానికి ఒకసారి అందరి డబ్బులను ఒకరి దగ్గర పోగు చేసి వాటిని వసూలు రూపేనా కొనసాగుతున్న దందా, ఇది అదునుగా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అనేక విధాలుగా ఇబ్బందుల కు గురిచేస్తున్నారు.

పెట్టుబడి లేకుండా
వ్యాపారం..?

ఎలాంటి పెట్టుబడి లేకుండా నాలుగు పైసలు ఉంటే చాలు వ్యాపారాన్ని మొదలు పెట్టేయవచ్చు,ఎక్కువగా ఈ వ్యాపారం గ్రామాల్లోని సామాన్య ప్రజలను టార్గెట్ గా చేసుకొని బయట ప్రాంతాల నుంచి వచ్చి వారం వారం వ్యాపారాలు గుట్టుగా కొనసాగుతున్నాయి.ఈ వ్యాపారం లో పెసులు బాటు ఉదయము, కొందరు, సాయంత్రం వేళలో కొందరు ఇలా రోజువారి గా వసూలు చేస్తు గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు.10 వేలు అప్పు తీసుకుంటే ముందే వేయి రూపాయలు తగ్గించి 9 వేలు ఇస్తారు.100 రోజుల లో సుమారు మూడు నెలల్లో 12 వేల వరకు అసలు వడ్డీతో వసూలు చేయడం.సొమ్మును చెల్లించేలా షరతులు విధిస్తారు. గడువు లోపు అప్పు తీర్చకుంటే తీసుకున్న అసలుతో పాటు లెక్క గట్టి తిరిగి అసలుగా అప్పు కట్టే విధంగా నోటు రాసుకోవడం చేస్తున్నారు.

ముక్కు పిండి వసూలు..?

వీరికి కిరాణా సముదాయాలు, కూరగాయల వ్యాపారస్తులు,
చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వడ్డీ వ్యాపారులు అప్పులుగా ఇస్తూ దందా కొనసాగిస్తున్నారు. అయితే కొన్నిసార్లు అప్పు వసూలు చేసే సమయంలో గొడవలు జరిగిన సందర్భాలు లేకపోలేదు, అదేవిధంగా సొమ్ము కట్టలేని వ్యాపారులు మాకం మారుస్తున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయి. కొంత మంది బాధితులు ఎళ్ళి ఎల్లక వడ్డీలు చెల్లించలేమని ఎంత వేడుకున్న వినిపించుకోకుండా వాళ్ళ ఆత్మాభిమానం భంగం కలిగేలా ప్రవర్తించడం వీరి నైజం,
ఏది ఏమైనా తమ డబ్బులు వసూలు చేసుకునేందుకు ఎంతటి ఒత్తిడినైనా తీసుకువచ్చి ముక్కు పిండి వసుళ్ళకు పాలు పాడుతారు. జిల్లా లో పలు గ్రామాల్లో కోట్ల వడ్డీ వ్యాపారం జరుగుతున్న ఎవరి పట్టింపు లేకపోవడంతో వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతుంది. ఈ వ్యాపారాన్ని కట్టడి చేసి పేద ప్రజల ఆర్థిక దోపిడి నుంచి కాపాడలని మేధావి వర్గం భావిస్తుంది.దీని ద్వారా ప్రభుత్వానికి పెద్ద మధ్య తరగతి కుటుంబాల నుండి ఒత్తిడి పెరిగే అవకాశం కూడా రావచ్చు, ఇలాంటి వడ్డీ వ్యాపారానికి కట్టడి చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వడ్డీ వ్యాపారుల నుండి వెసులుబాటు కలిగే విధంగా ప్రచార మాధ్యమాల ద్వారా, డ్వాక్రా మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి ఇలాంటి వడ్డీ వ్యాపారం నుండి బయటపడే మార్గాలను ప్రజలలో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని కోరుతున్నారు.

# పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ గణేష్ హాజరు పట్టికలో సంతకాలు చేయకపోవడం గమనించిన కలెక్టర్ ఆయన గురించి వాకబు చేశారు. గత మూడు రోజులుగా పీ హెచ్ సీ కి రాలేదని తెలియడంతో, సీనియర్ అసిస్టెంట్ గణేష్ కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

కాగా, ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని సూచించారు.గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల వివరాలను పరిశీలించి కీలక సూచనలు చేశారు. అన్ని రకాల మందులు అందుబాటులోఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు.

## సోమవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం అయ్యాయి



నిజామాబాద్ రూరల్ : మార్చి, 16 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం నుంచి ఒంటిపూట బడులను ప్రారంభించారు. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.
ఇటీవల పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం తర్వాత తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
సిరికొండ మండలంలోని జెడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్, పెద్ద వాల్గోట్ కాలనీ, కొండాపూర్ వంటి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం నుంచి బడులు నిర్వహిస్తారని తెలిపారు. మిగతా రోజుల్లో సాధారణంగా ఉదయం వేళల్లోనే తరగతులు కొనసాగనున్నాయి.
విద్యార్థులు ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# 2027 జనాభా లెక్కలపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండవ రోజు సంబంధిత అధికారులకు ట్రైనర్లు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ కార్యాలయం నుండి డి. వెంకట రమణ, వి. రాజ్‌కుమార్ లు పలు అంశాలపై అవగాహన కల్పించారు.2027 జనాభా లెక్కల నిర్వహణలో భాగంగా సంబంధిత అధికారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనాభా లెక్కల నిర్వహణ విధానం, చట్టపరమైన నిబంధనలు , అధికారుల బాధ్యతల పై వివరంగా తెలియజేశారు.
ఈ సందర్భంగా 2027 జనాభా లెక్కల పరిచయం,జనాభా లెక్కల అధికారుల పాత్ర, చట్టపరమైన నిబంధనలు, నిధుల నిర్వహణ, మానవ వనరుల వినియోగం ప్రచార కార్యక్రమాలపై ట్రైనర్లు వివరించారు. జనాభా గణనకు సంబంధించిన పునాదిని నిర్మించే విధానాలు, భావనలు, నిర్వచనాలు , హెచ్‌ఎల్ ఓ అవలోకనం (ప్రశ్నలు 1 నుంచి 34 వరకు) గురించి అధికారులకు శిక్షణ అందించారు.
అలాగే సీఎంఎంఎస్ (సెన్సస్ మేనేజ్మెంట్ ఒ మానిటరింగ్ సిస్టం) పరిచయం చేస్తూ అందులోని మాడ్యూల్స్, హెచ్ ఎల్బి క్రియేటర్, లేఅవుట్ మ్యాప్ తయారీ ద్వారా హెచ్ ఎల్బి కార్వింగ్ విధానం గురించి వివరించారు. సీఎంఎంఎస్ ద్వారా శిక్షణ నిర్వహణ, నియామక లేఖలు, ఐడి కార్డుల తయారీ, ఐడి కార్డు జారీ, లాజిస్టిక్స్ , ప్రింటింగ్ నిర్వహణపై అధికారులకు అవగాహన. కల్పించారు.
అదేవిధంగా డేటా ఎంట్రీ మాడ్యూల్‌లో చేయవలసినవి , చేయకూడనివి, గ్రామం/పట్టణం/ఛార్జ్ రిజిస్టర్ల తయారీ, సిఎంఎంఎస్ లో డాష్‌బోర్డ్‌ల వినియోగం వంటి అంశాలపై ట్రైనర్లు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా 2027 జనాభా లెక్కలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించబడుతున్నదని తెలిపారు. ఈ శిక్షణ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో వీణ, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కేటాయించండి

ప్రతిపాదన మరియు సంస్థ యొక్క భవిష్యత్తు విస్తరణ దృష్ట్యా అనేక ముఖ్యమైన సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందనీ మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్, సీనియర్ రెసిడెంట్ లకు వసతి సౌకర్యం, డిఆర్పీజీ విద్యార్థులకు వసతి, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల హాస్టళ్ల వసతి, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల వసతి , ఆట స్థలం మరియు ఇతర విద్యా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని మెడికల్ కాలేజ్ భవిష్యత్తులో విస్తరణ పోస్ట్ గ్రాడ్యుయేట్లు తయారు కావడానికి భవన నిర్మాణాలకు 12 ఎకరాలు మొత్తం 33 ఎకరాలు అవసరం కానీ ఉన్నది 7 ఎకరాలు మాత్రమే మిగతా 26 ఎకరాలు కామారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ఉన్నటువంటి 140 ఎకరాల నుండి భూమిని కేటాయించాలని , అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూమి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి సూచించిన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడానికి పూర్తిగా సరిపోదని
పైన పేర్కొన్న వాటితో పాటు, జిల్లా మరియు పరిసర ప్రాంతాలలో పెరుగుతున్న వైద్య అవసరాలను తీర్చుదానికి ప్రధాన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అభివృద్ధి కోసం కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు భూమి అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, వికలాంగుల రోగులకు పునరావాసం కోసం కృత్రిమ అవయవాల కేంద్రం నిర్మించాల్సిన అవసరం ఉందని, భూమిని అదనంగా కేటాయించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అంతే కాకుండా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణానికి ప్రస్తుతం సరైన అప్రోచ్ రోడ్డు లేదని, ప్రస్తుతం ఉన్న రోడ్డు కేవలం 20 అడుగులు మాత్రమే ఉంది అదికూడా చుట్టూ తిరిగి దేవునిపల్లి మీదుగా 3 కిలోమీటర్ల వెళ్ళాలి కాబట్టి, ప్రభుత్వం దయచేసి డిగ్రీ కళాశాల ప్రాంగణ రహదారి నుండి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలకు 60 అడుగుల వెడల్పు గల అప్రోచ్ రోడ్డును మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారికి విన్నవించినట్లు తెలిపారు.

కామారెడ్డి జిల్లా ప్రజలకు వైద్య విద్యను అందుబాటులోని తెచ్చి బలోపేతం చేయడం, ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడం మరియు అధునాతన వైద్య సౌకర్యాలను మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడుతుందనీ వారికి వివరించడం జరిగిందని ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారని అన్నారు.

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారితో పాటు ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి గారు కూడా ఉన్నారు

## మహిళ సమైక్య భవనానికి భూమి పూజ

-భూమి పూజ చేసిన సర్పంచ్

సదాశివనగర్, మార్చి 16 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మోడీగాం గ్రామంలో మహిళా సమైక్య భవనానికి సోమవారం సర్పంచ్ గంగాధర్. భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం గురించి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మహిళా సమైక్య భవనం మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగమణి. గ్రామ సంఘం అధ్యక్షురాలు రాజమణి. పంచాయతీరాజ్ ఏఈ సురేష్. సీసీ రాజు. వివో లు ప్రవంతి. పాలకవర్గ సభ్యులు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గూడెం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గేదెలు, బర్లకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రైతులు పెద్ద సంఖ్యలో తమ పశువులను తీసుకువచ్చి టీకాలు వేయించుకున్నారు. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధిని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో విజయవంతంగా సాగింది.

గ్రామంలోని పలు ప్రాంతాల నుండి రైతులు తమ గేదెలు, బర్లను తీసుకువచ్చి టీకాలు వేయించుకోవడంతో కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. పశువులకు టీకాలు వేయడం ద్వారా గాలికుంటు వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని పశు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ రైతులకు పశువులు ఎంతో ముఖ్యమైన ఆస్తి అని అన్నారు. రైతుల జీవనాధారంగా ఉన్న గేదెలు, బర్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలోని అన్ని పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు రవికిరణ్, బాలు, ప్రవీణ్ గ్రామంలోని పశువులకు గాలికుంటు టీకాలు వేసి రైతులకు పశుసంరక్షణపై పలు సూచనలు చేశారు. పశువులను పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలని,



సమయానికి మేత మరియు నీరు అందించాలని, పశువులకు అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు వివరించారు. పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం చాలా అవసరమని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో పశుసంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి టీకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని గ్రామ నాయకులు తెలిపారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

## బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి

**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 16 ప్రజా జ్యోతి**

బాన్సువాడ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుల పిలుపు మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల అమలుపై స్థానిక సబ్ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ తెలిపారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ..మొదటగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయాలని కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని వృద్ధులకు వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తారని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తి కానందున ఇట్టి హామీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో సబ్ తాసిల్దార్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చిదుర



సాయిలు జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బాన్సువాడ మున్సిపాలిటీ కౌన్సిలర్ గజ్జల మహేష్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమేష్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్చపల్లి సాయి రెడ్డి బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి చీకట్ల రాజు కొండని గంగారం చాకలి మహేష్ ర్యాల విట్టల్ రెడ్డి నసూర్లాబాద్ మండల అధ్యక్షులు హనుమాన్లు నెమలి సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

**- జిల్లాలో ఒకే రోజు 77 మందికి కోర్టు శిక్షలు**
**- ఏడుగురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.95,500 జరిమానా విధింపు**
**- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తోంది. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 77 మందిని సోమవారం కోర్టులో హాజరుపరచగా, వారికి కోర్టు జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించింది.ఈ కేసుల్లో మొత్తం రూ.95,500 జరిమానా విధించగా, ఏడుగురికి కోర్టు ఒక రోజు జైలు శిక్ష విధించడం జరిగింది.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా పోలీస్ శాఖ ఈ చర్యలు చేపడుతోందని ఎస్పి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా తోటి ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టడమేనని హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేయవద్దని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అనే పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఎస్పి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని పేర్కొన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.



# సి ఐ టి యు నాయకుల ముందస్తు అరెస్టు







**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 16 ప్రజా జ్యోతి**

బాన్సువాడ సి ఐ టి యు నాయకులను అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం అంగన్వాడి సమస్యల పైన చలో హైదరాబాద్ కార్యక్రమనికి వెళుతున్న సిఐటియు నాయకులు అంగన్వాడి టీచర్లకు ఉదయం 3:30 నుంచి పోలీసులు ఇళ్లల్లోకొచ్చి అరెస్టు చేయడం ఇది ఎంతవరకు సమంజసం అని సిఐటియు నాయకులు జై రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించడంలో విఫలమైంది మంత్రి సీతక్క ఎన్నికల ముందు అంగన్వాడీ టెంట్ల వద్దకు వచ్చి అధికారంలోకి వచ్చిన ఆర్నెర్లో మీ సమస్యలు పరిష్కరిస్తాం కనీస వేతనం 18000 అమలు చేస్తాం ఉద్యోగ భద్రత కల్పిస్తాం నేను బాధ్యత తీసుకుంటానని అనేక టెంట్లో వచ్చి భరోసా హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీలు తుంగలో తొక్కుతూ జిల్లాలో అంగన్వాడి టీచర్ల పైన ఉక్కు పాదం మోపుతూ ఎక్కడికక్కడ అరెస్టు చేస్తా ఉన్నారు బాన్సువాడ పిట్లం ఎల్లారెడ్డి తదితర పోలీస్ స్టేషన్ లో ఉన్న టీచర్లను వెంటనే విడుదల చేయాలని సిఐటియు ద్వార డిమాండ్ చేస్తూ ఉన్నాం అరెస్ట్ అయిన వారు ప్రాజెక్టు అధ్యక్షురాలు మహాదేవి బాలమణి విజయలక్ష్మి ఇందిరా అరుణ రేణుక ఉన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నూతన గ్రామా కమిటీ ఎన్నిక

**నాగిరెడ్డిపేట్,మార్చి16(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మెట్లకుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన గ్రామా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య తెలిపారు.నూతన కార్యవర్గంలో గ్రామా కన్వీనర్ గా అంగోత్ మోహన్,ఉపాధ్యక్షులుగా రామావత్ మోహన్,గౌరవ అధ్యక్షులుగా కిషన్ నాయక్,కార్యదర్శిగా అంగోత్ సూర్య,కోశాధికారిగా కొర్ర దేవుల,కో కన్వీనర్ రామావత్ నర్సింగ్,యూత్ కన్వీనర్ గా ప్రేమ్ కుమార్,సభ్యులుగా దేవీసింగ్,రామావత్ నర్సింగ్,రామావత్ గణేష్,దశరథ్,రవి.రాజుతో పాటు నాగిరెడ్డిపేట్ మండల ఎస్టీ కన్వీనర్ గా కొర్ర గోవింద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మెట్లకుంట తండా గ్రామా సర్పంచ్ బాల్య నాయక్,మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ నర్సింలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిబాబా,దుర్గయ్య,బాబురావు,జానకంపల్లి గ్రామా ఉప సర్పంచ్ బాల్ రాజ్,మండలంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలని కోరుతూ టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

- ఫీజు బకాయలు రాకపోతే చాక్ డౌన్ చేస్తాం
- టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)**
తెలంగాణ లెక్చరర్ల ఫోరం టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండడం వలన వివిధ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వేతనాలు సరిగా పొందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేసి అధ్యాపకులకు,విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తుందని, ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గతంలో చెప్పినట్లుగా పెండింగ్ బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు,ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో అధ్యాపకులు అందరం కలిసి చాక్ డౌన్ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్,బాల్ రెడ్డి,ప్రభాకర్,మురళి,నరేష్ కుమార్,మోహన్,భాస్కర్, మహిపాల్,సయ్యద్,శ్రీనివాస్, అఖిల్,సతీష్ కుమార్,రాజేష్ అంజయ్య,నర్సింలు,దేవరాజ్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి కనీస వేతనం చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)**
ఆశా వర్కర్ల కి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన 48 గంటల ధర్నాలో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి 26వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఆశా వర్కర్ల పాత్ర గణనీయమైనదని కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేస్తామని పని భద్రత కల్పిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో పెట్టిన తర్వాత కూడా ప్రభుత్వం ఈ హామీలను మర్చిపోయిందని కావున వెంటనే ఇచ్చిన హామీలపై నిలబడి పరిష్కారం చేయాలని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా, రాజశ్రీ నాయకులు మమత లత గీత లావణ్య భాగ్యలక్ష్మి అనిత శశికళ పద్మ ప్రమీల..ఎల్లారెడ్డిమంజుల. సుధారాణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గర్గుల్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో వార్షికోత్సవం

**కామారెడ్డి రూరల్, మార్చి 16 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి రూరల్ మండలంలోని గర్గుల్ ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా మరియు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విశేషంగా కృషి చేసిన గ్రామ పెద్ద మొగుళ్ల సాయి గౌడ్ గారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్కూల్ చైర్మన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.
పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు, పాటలు మరియు విద్యా ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, దాతలు అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా గ్రామ పెద్ద మొగుళ్ల సాయి గౌడ్ పాఠశాల కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. ఆయన సహకారం వల్లే పాఠశాలలో అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. గ్రామ పెద్ద మొగుళ్ల సాయి గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలు గ్రామంలో విద్యాపట్ల అవగాహన పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు విద్యా, సాంస్కృతిక రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం లభించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు గ్రామ ప్రజలు అందరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## కాకుల గుట్ట తాండ జగదంబ ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**మాచారెడ్డి మార్చి 16.(ప్రజా జ్యోతి)**
మాచారెడ్డి మండల కేంద్రం సోమవారం కాకులగుట్ట తాండ గ్రామంలోని జగదాంబ టెంపుల్ లోని గ్రామస్తుల సహకారంతో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రతి ఒక్కరు మీ విలేజ్ నందు ఉన్న టెంపుల్స్ మసీదులు చర్చిలు నందు మరియు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి పోలీస్ సిబ్బంది, కాకుల గుట్ట తండా గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**నాగిరెడ్డిపేట్,మార్చి16(ప్రజాజ్యోతి):**
మండలంలోని చీనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ హాజరై,సర్పంచ్ మురళీమోహన్ గౌడ్,స్థానిక నాయకులతో కలిసి గృహప్రవేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారీ,ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దివిటీకిష్టయ్య,మండల మహిళా అధ్యక్షురాలు మాధవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంపల వెంకయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ మహేష్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**రామారెడ్డి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంలోని కన్నాపూర్ గ్రామంలో 59 పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామ్ చందర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్, పశు వైద్య సిబ్బంది ఎం ఎస్ రావు,వి ఎల్ వో నారాయణ, జే వి ఓ, ఇతర సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.



# విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చెయ్యండి

**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి**

టీఎస్ యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు , అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబుసమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి - టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రూప్ సింగ్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి యస్ యు టి యప్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని సమీకృత భవనం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ మధుమోహన గారికి కలెక్టరేట్ లో వినతి పత్రం అందించడం జరిగింది.సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు తక్కువ వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనం వెంటనే చెల్లించి , యస్. ఓ లని ప్రిన్సిపాల్ , పి జి సి ఆర్ టి లకి జె యల్ గా,సి ఆర్ టి, సీఆర్పీలు లకు స్కూల్ అసిస్టెంట్ మరియు సమగ్ర శిక్షలో పని చేస్తున్న వారికి క్యాడర్ని నిర్ధారిస్తూ బేసిక్ పే అమలు చేసి రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి నగదురహిత వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2024--25 సంవత్సరంలో నిర్వహించిన సమ్మె కాలానికి సంబంధించిన జీతాలను కూడా ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.లేదంటే 20 వ



తేదీ రోజు 10 వెయ్యిల మంది తో అసెబ్లీ ముట్టడిస్తామని తెలిపినారు.అదేవిధంగా పి ఆర్ సి సిఫారసు ప్రకారం ప్రతి సంవత్సరం రూ.1000 చొప్పున ఇంక్రిమెంట్ ఇవ్వాలని, డిఎస్సీ నియామకాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు నారాయణ, నాంపల్లి, బాలయ్య తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ , కాళిదాస్,చిరంజీవి,సాయిలు, మహేందర్, యుఆర్ఎస్ సి ఆర్ టి , ఐ ఈ ఆర్ పి, మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లి గ్రామంలో ఇండ్ల సర్వే నిర్వహణ

**కామారెడ్డి రూరల్ 16 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో ఇంటి అవసరాలు మరియు గ్రామ అభివృద్ధి పనుల కోసం ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన గృహ సౌకర్యాలు, మౌలిక వసతులు మరియు ఇతర అభివృద్ధి పనులను గుర్తించడానికి ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ అడప శ్యామ్ తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇండ్ల వివరాలు, అవసరాలను అధికారులకు తెలియజేస్తూ సర్వే కార్యక్రమానికి సహకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సర్వేను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నమల్లారెడ్డి గ్రామంలో పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమం భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాన్ని పచ్చగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయాల లక్ష్మి రాజు పాల్గొని గ్రామంలోని ప్రధాన రోడ్ల వెంట మొక్కలను నాటించారు. నాటిన చెట్లకు వెంటనే నీరు పోయించి వాటిని సంరక్షించాల్సిన అవసరాన్ని గ్రామ ప్రజలకు తెలియజేశారు.అలాగే గ్రామంలోని వీధుల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి చెత్తను తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో పచ్చదనం పెంపు మరియు పరిశు భ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ తెలిపారు.ఈ




కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాన్ని పచ్చగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ భీమయాల లక్ష్మి రాజు కోరారు.

### నాగలింగేశ్వర స్వామికి ఘనంగా ఉత్సవాలు

సదాశివనగర్, మార్చి 16 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం కేంద్రంలోని బొంపల్లి గ్రామంలో నాగలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు శివకుమార్,ప్రవీణ్. ప్రత్యేకంగా శివ నామస్మరణ సాగుతూ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గైని శ్రీనివాస్, ఉప సర్పంచ్ దానే రాజయ్య, వార్డు సభ్యులు సాయిలు, శీను, చంద్రరావు, విట్టల్ రావు, నారాయణరావు, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, రామా గౌడ్, నవీన్, రఘుపతి, భూమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఉమామహేశ్వర కళ్యాణం





**రామారెడ్డి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామంలో అతి పవిత్రమైన ఉమామహేశ్వర ఆలయం ప్రసిద్ధి చెందిన ప్రాచీన పుణ్యక్షేత్రం ఈ యొక్క ఆలయంలో సోమవారం ఘనంగా ఉమామహేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణతో, ఘనంగా స్వామివారి కల్యాణాన్ని గ్రామ ప్రజలు, యువత, ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# అంగన్వాడీ కార్యకర్తల ముందస్తు అరెస్ట్



**నాగిరెడ్డిపేట్,మార్చి16(ప్రజాజ్యోతి);**

చలో హైదరాబాద్ ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా అంగన్‌వాడీ కార్యకర్తలను సోమవారం నాగిరెడ్డిపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం చలో హైదరాబాద్,అసెంబ్లీ ముట్టడికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు,వర్కర్ల సంఘం, సీఐటీయూ సంయుక్తంగా పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమానికి నాగిరెడ్డిపేట్ మండలాల నుంచి తరలివెళ్లేందుకు వెళ్లిన అంగన్వాడీ కార్యకర్తలను నాగిరెడ్డిపేట్ పోలీసులు వేకువజామున అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు వారు తెలిపారు.అరెస్ట్ అయినా వారిలో అంగన్వాడీ కార్యకర్తలు తులసి,సుగంధ,భాగ్యమ్మ,సురేఖలు ఉన్నారు.

# వజ్జపల్లి లో తాగునీటి కటకట

### -పట్టించుకోని పై అధికారులు -రోడ్డు ఎక్కిన మహిళలు

సదాశివనగర్, మార్చి 16 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని వజ్ర పల్లి గ్రామంలో త్రాగునీరు రావడంలేదని మహిళలు రోడ్డు ఎక్కారు. గ్రామంలోని 8 వ వార్డు లో గత మూడు రోజుల నుండి త్రాగేందుకు నిత్య అవసరాలకు నీరు రాక చంటి పిల్లల నుండి పండుటాకుల వరకు మీరు రేపు ఇబ్బందికి గురవుతున్నారు పై అధికారులకు తెలియజేసిన ఫలితం లేకుండా ఉందని వార్డు మహిళలతోపాటు గ్రామ మహిళలు రోడ్డు ఎక్కి కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేశారు ఇకనైనా ఉన్నంత అధికారులు నీరు ప్రాబ్లం లేకుండా చర్య తీసుకోవాలని కోరుచున్నారు



# "పట్టుదల ఉంటే పల్లె పిల్లలకూ ఆకాశమే హద్దు"

**మట్టిలో మాణిక్యం.. సిద్ధాపూర్ తాండాలో 'కొలువుల' సంబరం**

**ఒకే ఇంట్లో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు**





**గాంధారి, మార్చి 16 (ప్రజాజ్యోతి)**

పట్టుదలతో కష్టపడితే పల్లె పిల్లలకూ ఆకాశమే హద్దని సిద్ధాపూర్ తాండాకు చెందిన బామన్ కిషన్ కుటుంబం నిరూపించింది. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఇద్దరు వరుసగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తాండాకు గర్వకారణంగా నిలిచారు.బామన్ కిషన్ కుమారుడు వేణుగోపాల్ జైల్ ప్రిజన్ కానిస్టేబుల్‌గా ఎంపికై విధుల్లో చేరగా, కుమార్తె సుశీత ఇటీవల విడుదలైన ఫలితాల్లో కోర్టు జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై కుటుంబానికి మరింత గౌరవం తీసుకొచ్చింది. ఒకే ఇంట్లో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు రావడంతో సిద్ధాపూర్ తాండాలో 'కొలువుల' సంబరం నెలకొంది.సుశీత బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న అనంతరం పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా సుశీత మాట్లాడుతూ "సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చామన్న తక్కువ భావన అవసరం లేదు. కష్టపడే తత్వం ఉంటే పెద్ద లక్ష్యాలను కూడా సాధించవచ్చు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోను.. నా తదుపరి లక్ష్యం గ్రూప్-1 సాధించడమే" అని ధీమా వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు తగిన వనరులు తక్కువగా ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమవుతాయని ఈ కుటుంబం నిరూపించిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల లబనా సమాజ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. యువతకు వీరు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా బామన్ కిషన్ కుటుంబాన్ని గ్రామస్తులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి,దిగుమతి రేట్లు పెంచాలి

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దశరథ్**

**సదాశివనగర్,మార్చి16(ప్రజాజ్యోతి):**

పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దశరథ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గోదాములో సివిల్ సప్లై హమాలీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచి ఈఎస్ఐని పకడ్బందీగా అమలు చేయాలని,అలాగే హమాలీ పని చేసే మహిళా స్వీపర్స్ లో కనీస వేతనాలు ఇచ్చి పిఎఫ్ ఇవ్వాలని అన్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలో సొంత గోదాం నిర్మించాలని 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీస రూ.6వేలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ద్వారా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజ్,సివిల్ సప్లై హమాలీ జిల్లా కార్యదర్శి బాజీ,జిల్లా కోశాధికారి మైపాల్,జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ కృష్ణ,నాయకులు రవి భూమయ్య హనుమాన్లు సివిల్ సప్లై హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సిఐకి వినతి

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మార్చి16(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో బెల్టుషాపులను మూసివేయాలని సోమవారం వెల్లుట్ల గ్రామ ప్రజలు ఎక్సైజ్ సిఐ షకీర్ అహ్మద్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చల విడిగా పెట్టి మద్యం అమ్మకాలు చేస్తున్నారని,దానివల్ల మద్యం మత్తులో కుటుంబాలలో నిత్యం గొడవలతో పాటు యువత పెడదారి పడుతున్నారని,ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని,వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్లుట్ల గ్రామస్తులు లింగపురం సాయిలు, జక్కుల సంతోష్ కుమార్,పోతుగంటి సాయిలు,కన్నెబోయిన రాజు, బెగారి రవి, కృష్ణ, గౌతమ్,రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

**- అనధికార నిర్మాణాలు, ట్రేడ్ లైసెన్సులు, పన్నుల అంచనాల్లో లోపాలు వెలుగులోకి**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 16. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మున్సిపాలిటీలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు అనధికార నిర్మాణాలపై వచ్చిన 47 ఫిర్యాదులపై తదుపరి చర్యల లోపం 400కు పైగా కమర్షియల్ షాపుల ట్రేడ్ లైసెన్సులు పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్ అంచనాల్లో తేడాలు, ప్రభుత్వానికి నష్టం ఇంధన ఖర్చులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల వ్యవహారాల్లో అనుమానాలుకామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిజామాబాద్ రేంజ్‌కు చెందిన ఏసీబీ బృందం




# మైనర్ వివాహాలపై అవగాహన కల్పించిన పోలీస్ కళాబృందం




**మద్నూర్ మండలం మార్చి 16 (ప్రజాజ్యోతి )**

మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లారా సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో సోమవారం సాయంత్రం కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశానుసారం మద్నూర్ సబ్-ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మంచి లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు. ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని, తల్లి తండ్రులు చెప్పినట్టు వినాలని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు, పిసి.సాయిలు, మాటలు పాటలు ద్వారా కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, హెడ్ కానిస్టేబుల్ ఈ. శ్రీనివాస్, డబ్ల్యు పీసీసుజాత, హెచ్ జి. హేమాద్రి, షి టీమ్ సభ్యులు పి సి.అనిల్, డబ్ల్యు పిసి.పార్వతి, ఉపధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. షి టీమ్ నం 8712686094 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని సూచించారు.

# గాంధారి మండలానికి రూ.4.5 కోట్లు ముదెల్లికి రూ.10 లక్షల సీసీ రోడ్డు



**గాంధారి, మార్చి 16 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని 45 గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం రూ.4.5 కోట్ల నిధులు మంజూరైనట్లు సోషల్ మీడియా ఎం.వై.ఎఫ్ సభ్యులు రమేష్ యాదవ్ తెలిపారు.మండలంలోని గ్రామాల్లో రహదారుల నిర్మాణం పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా ముదెల్లి గ్రామానికి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో ఈ నిధులు మంజూరయ్యాయని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా ముదెల్లి గ్రామ ప్రజల తరఫున రమేష్ యాదవ్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు ఇదే విధంగా కొనసాగాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.


# మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సులోచన మృతి



**మద్నూర్ మండలం మార్చి 16 (ప్రజాజ్యోతి )**

మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సులోచన అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. సులోచన మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సెప్టెంబర్ 9 2019 నుంచి 8 మార్చి 2021 వరకు విధుల్లో కొనసాగారు. ఆమె సొంత గ్రామం మద్నూర్ మండలంలోని కొడిచరలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరయ్యారు. అనంతరం ఆమె పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆమె కుమారుడు సంగమేశ్వర్ ను ఓదార్చారు.

# పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా చెక్కుల పంపిణీ






**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 16**

ఇందల్వాయి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ జన్నారం గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన మన ౹ాౕఖ సంఘ సభ్యులు కీ.శే..చీ.అనిల్ కుమార్ ౹ాౕ తిర్మన్ పల్లి కీ.శే.౹ా.అనురాధ వ్రీౕఖూ డొన్కల్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర సంఘం పక్షాన రూ.2,00,000( రెండు లక్ష రూపాయలు) లను ఒక్కొక్కరికీ ఒక లక్ష రూపాయల చొప్పున తల ఒక లక్ష రూపాయల చెక్ లను అందజేయడం జరిగింది. మన ఇందల్వాయి మండలానికి విచ్చేసి౹ాౕ గన్నారం పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల గురించి మాట్లాడుతూ హెల్త్ స్కీం , పెండింగ్ బిల్లులు తదితర విషయాలపై ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు స్పష్టం గా జవాబు ఇచ్చారు. అనంతరం ఎంఈఓ గాయత్రి మాట్లాడుతూ పి ఆర్ టి యు అనుసంధానం తో కలిసి ఉండి ప్రతి ఒక్కరు పని చేయాలని ఎలాంటి సమస్యలు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయురాలకు ఎదురొచ్చినా వారికి తోడ్పడి వారికి సహాయ సహకారాలు రాష్ట్ర అధ్యక్షులు అందించాలని ఆమె కోరారు మండల అధ్యక్షులు భార్గవ్ అధ్యక్షతన ఏర్పడ్డ ఈ యొక్క మీటింగ్ లో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు పెండింగ్లో ఉన్న బిల్లు గాని ఎలాంటి సమస్యలైనా రాష్ట్ర నాయకులు అందించిన సేవలు ఇంత అంత కావని ఆయన గుర్తు చేశారు మా మండలంలో ఉపాధ్యాయురాలు ఎక్కువగా ఉన్నారు సార్ అని ఆయన గుర్తు చేశారు ఆయన పిఆర్టియు తరపున అందిస్తున్న సేవలు చాలా విలువైన ఆయన కృతజ్ఞతలు తెలిపారు

రాష్ట్ర అధ్యక్షులతో పాటు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు౹ా.మోహన్ రెడ్డి, +.కిషన్ అన్న, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్ గౌడ్ , మండల అధ్యక్షుడు కే భార్గవ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, సాయి కృష్ణ, రాజేశ్వరరావు, కర్లం రాజు , వాస్తు విజయ్ , రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రూపా మేడం మండల ఉపాధ్యక్షులు శ్యామలశ్రీ మేడం పాల్గొనడం జరిగింది

# నేరల్ దుబ్బతండాలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**గాంధారి మర్చ్ 16(ప్రజాజ్యోతి )**

స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో గాంధారి మండలం నేరల్ దుబ్బతండా గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయబడింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ దేవిసింగ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘ భవన నిర్మాణ భూమి పూజ



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 16**

బీబీపేట మండలం లోని మల్కాపూర్ గ్రామంలో ఈ జి ఎస్ నిధులు ద్వారా మల్కాపూర్ గ్రామ సంఘ భవనం కేటాయించడం జరిగింది. సోమవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో భూమి పూజ చేసి, పనులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ రామగాళ్ళ నాగరాజు, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు,పంచాయతీ కార్యదర్శి, ఐ కే పీ, సి సి లు,గ్రామ సంఘ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లపై అవగాహన అవసరం

## – ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి పెట్టాలి

నిజామాబాద్ రూరల్: మర్చ్,16 (ప్రజా జ్యోతి)

ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితుల కారణంగా ఇంధన కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అమెరికా--ఇజ్రాయిల్--ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ఆయిల్ సరఫరాపై ప్రభావం పడుతుందనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొన్నిచోట్ల వ్యాపార అవసరాలకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేక హోటళ్లు తాత్కాలికంగా మూతపడుతున్న ఘటనలు కూడా కనిపిస్తున్నాయి.

ఇంటి వంట కోసం ఉపయోగించే గ్యాస్ సిలిండర్లపై ప్రజల్లో సరైన అవగాహన ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్యాస్ పొయ్యి, రెగ్యులేటర్ వాడకంపై పూర్తి జ్ఞానం లేకపోవడం వల్ల చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

గ్యాస్ సిలిండర్‌ను ఒక విధంగా ప్రమాదకర వస్తువుగా పరిగణించవచ్చని, జాగ్రత్తలు పాటించకపోతే పేలుళ్లు సంభవించి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని గుర్తు చేస్తున్నారు. గ్యాస్ లీకేజీ, పొయ్యి తప్పుగా వినియోగించడం వంటి కారణాలతో దేశంలో అప్పుడప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఇటీవలి కాలంలో గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ స్టవ్‌ల వినియోగం కూడా పెరుగుతోంది. సరైన విధంగా ఉపయోగిస్తే ఇవి తక్కువ ప్రమాదకరంగా ఉండటంతో పాటు ఖర్చును కూడా నియంత్రణలో ఉంచుతాయని వినియోగదారులు చెబుతున్నారు.

అలాగే సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తడి చెత్తను ఉపయోగించి బయోగ్యాస్ తయారీపై కూడా దృష్టి పెట్టాలని వారు సూచిస్తున్నారు.

గ్రామాలు, కాలనీలు కలిసి తడి చెత్తతో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తే వంట ఇంధనంగా వినియోగించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సహకరించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# దూప్య తాండ నుంచి పోహారా వరకు పాదయాత్ర ప్రారంభం

**నిజామాబాద్ రూరల్: మార్చ్,16 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని దూప్య తాండలో ఉన్న శ్రీ జగదాంబ ఆలయం నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలోని పోహారాలో ఉన్న శ్రీ జగదాంబ సేవాలాల్ దేవాలయానికి పాదయాత్ర సోమవారం ప్రారంభమైంది. గుడిలింగాపూర్‌కు చెందిన పూజారి మాలావత్ బలరాం నాయక్ ఈ పాదయాత్రను ప్రారంభించారు.సుమారు 200 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ యాత్ర విజయవంతంగా పూర్తికావాలని ఆలయ చైర్మన్ సంతోష్ నాయక్, పూజారి కిషన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బుక్య వినోద్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.



# తూంపల్లి యువకుల ఖత్తర్ బృందం సేవలు ప్రశంసనీయం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 16 (ప్రజాజ్యోతి)**

బతుకుతెరువు కోసం ఖత్తర్ దేశానికి వెళ్లిన తూంపల్లి గ్రామానికి చెందిన యువకులు అక్కడ ఒక బృందంగా ఏర్పడి స్వగ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తమ గ్రామాన్ని మరువకుండా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలను గుర్తించి సహాయం అందిస్తూ మానవతను చాటుతున్నారు.ఇటీవల పెళ్లి చేసుకున్న మంజుల అనే యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె పరిస్థితిని గుర్తించిన ఖత్తర్ బృందం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించింది. అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన నరసయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.45 వేల సహాయం చేసి అండగా నిలిచింది.అదేవిధంగా రమేష్ అనే యువకుడు అకాల మరణం చెందడంతో ఆయన కుమార్తె పేరుపై రూ.13 వేల డిపాజిట్ చేశారు. అలాగే రజినీస్ అనే వ్యక్తి చెట్టు మీద నుంచి పడిపడి మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు.గ్రామంలో ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఖత్తర్ బృందం అండగా నిలుస్తూ సహాయం చేయడం పట్ల తూంపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ బృంద సభ్యులను అభినందిస్తున్నారు.ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఖత్తర్ బృందం సభ్యుల్లో కాసుల పెద్ద లింగం, జింక శేఖర్, కాసుల రాజన్న, బైకన్ మురళి, రావుట్ల రవీందర్, గుర్రపు సాయన్న, కేతావత్ రాజేష్ తదితరులు ఉన్నారు.



## ప్రారంభమైన ఎం.ఎడ్ మూడవ సెమిస్టర్ పరీక్షలు

నిజామాబాద్ రూరల్: మార్చి, 16 (ప్రజాజ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఎం.ఎడ్ (ఎం. ఈ డి) మూడవ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ పరీక్షలు సోమవారం ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. సంపత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు మొత్తం 29 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 28 మంది హాజరై పరీక్ష రాసినట్లు తెలిపారు. ఒకరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# శ్రీ శ్రీ జగదాంబ మాత -- సేవాలాల్ మహారాజ్ 14వ వార్షికోత్సవాలు

## - ఓపెన్ కబడ్డీ పోటీలు

**మెండోరా, మార్చి 16 (ప్రజా జ్యోతి):**
మెండోరా మండలంలోని నడిమి తండాలో శ్రీ శ్రీ జగదాంబ మాత -- సేవాలాల్ మహారాజ్ వారి 14వ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కబడ్డీ పోటీలలో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులను ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.11,111, ద్వితీయ బహుమతిగా రూ.7,777, తృతీయ బహుమతిగా రూ.3,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
జిల్లా నలుమూలల నుండి కబడ్డీ జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నాయి. ఈ పోటీలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి.
మార్చి 15 నుండి ప్రారంభమైన ఈ జగదాంబ మాత -- సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవాలు ఈ నెల 18వ తేదీతో ముగుస్తాయని ఆలయ



కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రేపు తెలంగాణ యూనివర్సిటీలో మెగా ఉద్యోగ మేళా

## యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

నిజామాబాద్ రూరల్: మార్చి, 16 (ప్రజాజ్యోతి) నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రేపు (మార్చి 17) తెలంగాణ యూనివర్సిటీ డిచ్‌పల్లి క్యాంపస్‌లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. పాత నాగరాజు తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆదివారం పేర్కొన్నారు.
విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు మాట్లాడుతూ యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా మంచి ఉద్యోగాలను పొందేందుకు ఇటువంటి ఉద్యోగ మేళాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విశ్వవిద్యాలయం తరఫున విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాలో వివిధ రంగాలకు చెందిన పలు ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. అభ్యర్థులు తమ అర్హతలకు అనుగుణంగా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు.
ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. పాత నాగరాజు మాట్లాడుతూ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ రెజ్యూమే లేదా బయోడేటా, ఆధార్ కార్డు తీసుకుని ఉదయం 9 గంటల నుండి క్యాంపస్‌లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. జిల్లాలోని అనుబంధ కళాశాలల విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత కార్యక్రమం







**నిజామాబాద్ రూరల్: మార్చి, 16 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సోమవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. పోలీస్ స్టేషన్ల పరిసరాలను శుభ్రపరచడంతో పాటు కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేలా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది, ఏసీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

### కళాకారుల ప్రదర్శనలతో సామాజిక అంశాలపై అవగాహన

**బీర్కూర్ మండలం మార్చి 16 ప్రజా జ్యోతి**
బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాకారులు గ్రామ ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల అమలు, స్వచ్ఛత, విద్య ప్రాధాన్యత, ఆరోగ్య పరిరక్షణ, మద్యపాన నిషేధం వంటి అంశాలపై కళాజాతల రూపంలో సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు పాటలతో ప్రజలను ఆకట్టుకున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. కళాకారులు అందించిన సందేశాలు గ్రామ ప్రజల్లో మంచి చైతన్యం కలిగించాయని అధికారులు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు





# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

**కమ్మర్‌పల్లి మార్చ్ 16,ప్రజా జ్యోతి.**
మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తికి ఆర్మూర్ న్యాయస్థానం నాలుగు రోజుల జైలు శిక్ష విధించినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై శ్రీ జి అనిల్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన ఎట్టం మల్లేష్ (50), తండ్రి రాజమల్లు వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కమ్మర్‌పల్లి పోలీసుల తనిఖీల్లో మల్లేష్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.
?పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి, న్యాయమూర్తి, ఆర్మూర్ గారి ముందు హాజరుపరిచారు. నిందితుడిపై మోపబడిన అభియోగాలు రుజువు కావడంతో, న్యాయమూర్తి అతనికి 4 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. అనంతరం పోలీసులు నిందితుడిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు.
పోలీసుల విజ్ఞప్తి: మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని కమ్మర్పల్లి ఎస్సై శ్రీ జి అనిల్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

**నిజామాబాద్ రూరల్: మార్చి, 16 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో నిర్వహించే డిగ్రీ పరీక్షలకు సంబంధించిన ఫీజు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె. సంపత్ కుమార్ తెలిపారు.
యూజీ--సీబీసీఎస్ ( యూజీ -- సి ఎస్ ) విధానంలో ××, ×ు, ు× సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు ×, ×××, ు సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు సంబంధించిన ఫీజు నోటిఫికేషన్ విడుదలైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చని తెలిపారు. అనంతరం అపరాధ రుసుముతో ఫీజు చెల్లించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.
పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు నిర్దిష్ట గడువులోగా పరీక్ష ఫీజులు చెల్లించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

### సుధాకర్ జిల్లా కోఆర్డినేటర్..

**ధర్పల్లి :మార్చి/16 ప్రజా జ్యోతి)**
తెలంగాణలో నిజామాబాద్ రూరల్ నాయకులు జనసేన పార్టీ వీరమహిళలకి నిజామాబాదు కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ డిస్పాచ్ ఆఫీస్ ను ప్రారంభించారు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో కొత్త కొండ రాజేశ్వర్ జనసేన పార్టీ రూరల్ నాయకులు పాల్గొన్నారు.కొత్తకొండ రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లా మండల గ్రామాలలో కూడా పార్టీ బలోపేతం చెయ్యాలి అని అన్నారు భవిష్యత్తులో జనసేన పార్టీకి మంచి రోజులు ఉన్నాయని తప్పకుండా ఆంధ్రాలో లాగానే తెలంగాణలో కూడా పార్టీ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు



